# గ్రామపంచాయతీ సిబ్బంది పెండింగ్ వేతనలను వెంటనే విడుదల చేయాలి.

**ఈనెల 25న చలో హైదరాబాదు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి.**
**గ్రామపంచాయతీ సిబ్బంది మండల అధ్యక్షుడు ఉస్మాన్ పాష.**



ఖానాపురం మార్చి 21 వుదయం ప్రతినిధి.గ్రామపంచాయతీ సిబ్బంది పెండింగ్ వేతనాలను వెంటనే విడుదల చేయాలని మల్టీ పర్పస్ విధానాన్ని రద్దు పరచాలని తెలంగాణ గ్రామపంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ మండల అధ్యక్షుడు ఉస్మాన్ పాషా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర జిపి సిబ్బంది యూనియన్ పిలుపు మేరకు ఈనెల 25 న చలో హైదరాబాద్ లోని ఇందిరా పార్క్ లో నిర్వహించే కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిపి సిబ్బందిని కోరారు.

ఈ కార్యక్రమంలో జి పి సిబ్బంది మండల ఉపాధ్యక్షుడు వెంగళ శీను, మండల మహిళా అధ్యక్షురాలు కొండూరు వెంకటమ్మ, కార్యదర్శి బిక్షపతి, సభ్యులు విజయ్, కుమార్, రమేష్, మోహన్, ప్రసన్న, పార్వతి తదితరులు పాల్గొన్నారు.

# ఉంజల్ సేవా ...

కోరుట్ల మార్చి 21 (వుదయం ప్రతినిధి) కోరుట్ల పట్టణ ఆదర్శనగర్ లో గల శ్రీఅష్టలక్ష్మి సహిత శ్రీలక్ష్మీ నారాయణస్వామి దేవాలయ షోడశ (17) వార్షికోత్సవ బ్రహ్మోత్సవాల్లో భాగంగా గురువారం రాత్రి దేవతోద్వాహన ద్వాదశారాధన సప్తవరణములు ఏకాంత సేవా అనంతరం అర్చక స్వాములకు సన్మాన కార్యక్రమంతో బ్రహ్మోత్సవాలు ముగింపు జరిగింది ఇట్టి కార్యక్రమాలు యజ్ఞచార్యులు సముద్రాల శ్రీరామచార్యుల వైదిక నిర్వహణ నిర్వహించగా ఆలయ అధ్యక్షులు బూరుగు రామస్వామి గౌడ్ సుభద్ర దంపతులు పాల్గొన్నారు అనంతరం బూరుగు రామస్వామి గౌడ్ మాట్లాడుతూ బ్రహ్మోత్సవాలు





అత్యంత వైభవంగా నిర్వహించడం జరిగిందని ఈ సందర్భంగా విచ్చేస్తున్న భక్తుల కోసం ఉదయం అల్పాహారం మధ్యాహ్నం భోజన రాత్రి భోజన ఏర్పాట్లు చేపట్టడం జరిగిందన్నారు ప్రతి సంవత్సరం లాగానే ఈ సంవత్సరం కూడా బ్రహ్మోత్సవాలు అత్యంత వైభవంగా నిర్వహించుకున్నట్లు తెలిపారు ఇట్టి బ్రహ్మోత్సవాల్లో కోరుట్ల పట్టణ పరిసర గ్రామాల ప్రజలు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని బ్రహ్మోత్సవాలను విజయవంతం చేయడం జరిగిందన్నారు

ఈకార్యక్రమంలో యజ్ఞచార్యులు సముద్రాల శ్రీరామాచార్యులు శ్రీకాంతాచార్యులు బాలాజీ స్వామి వరుణ్ వాసుదేవాచార్యులు రమణాచార్యులు ఆలయ అర్చకులు ఇందుర్తి మధుసూదనాచారి శ్రీ పేరంబుదూరి శ్రీనివాసాచార్యులు మగ్రిపల్లి రంగాచార్యులు మగ్రిపల్లి ధ్రువ కౌండిన్య ఆలయ నిర్వాహకులు బూరుగు రామస్వామి గౌడ్ సుభద్ర దంపతులు బూరుగు తిరుమల్ గౌడ్ గాయత్రి దంపతులు ఎలిశెట్టి భూమా రెడ్డి ముత్యాల గంగాధర్ పడాల వెంకటేశ్వర్ రావు ఉప్పులూటి రాఘవులు ఇల్లెందుల వెంకట్రాములు కోటగిరి మహేష్ గంగాధర్ పురుషోత్తం చిలుక గంగాధర్ మనోహర్ శ్రీనివాస్ సతీష్ భూమయ్య చందు భక్తులు మహిళలు చిన్నారులు తదితరులు పాల్గొన్నారు

# అంజయ్య కుటుంబాన్ని పరామర్శించిన రాజశేఖర్ యాదవ్



మెట్ పల్లి మార్చి 21 (వుదయం విలేఖరి) మెట్పల్లి మండలం వేంపేట గ్రామానికి చెందిన రాచర్ల అంజయ్య కు సంబంధించిన 26 కోట్లు కుక్కల దాడిలో మరణించడం 8 గొర్రెలు తీవ్ర గాయాలు ఉండడం దురదృష్టకరమని అఖిలభారత యాదవ మహాసభ జిల్లా యూత్ అధ్యక్షులు రేపటి రాజశేఖర్ యాదవ్ అన్నారు అంజయ్య కుటుంబాన్ని పరామర్శించి సుమారు రెండు నుంచి మూడు లక్షలు నష్టం వాటిలిందని మరణించిన గొర్రెలకు సంబంధించి మండల జిల్లా అధికారులతో మాట్లాడి నష్టపరిహారం అందేలా కృషి చేస్తానన్నారు యాదవులకు ఏ ఆపద వచ్చిన 100 సంవత్సరాల చరిత్ర కలిగిన అఖిలభారత యాదవ మహాసభ అండగా ఉంటుందని ధైర్యంగా ఉండాలన్నారు ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ గోరువంతుల ప్రవీణ్ జిల్లా యూత్ కార్యదర్శి మహేష్ యాదవ్ ఇబ్రహీంపట్నం మండల అధ్యక్షులు రెబ్బస్ మధు యాదవ్ ముఖ్యర శ్రీనివాస్ యాదవ్ వేణు యాదవ్ తదితరులు పాల్గొన్నారు

# జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణ కోసం సురక్షిత ప్రయాణం ప్రత్యేక కార్యక్రమం...

**జిల్లాలో రోడ్డు ప్రమాదాలను తగ్గించే ఉద్దేశ్యంతో రోడ్డు ప్రమాదాలు ఎక్కువగా జరుగు ప్రదేశాలు (బ్లాక్ స్పాట్స్) సందర్శన...**
**రోడ్డు ప్రమాదాల నివారణలో ప్రజలు భాగస్వాములు కావాలి...**
**జిల్లా సుపరెంటెంట్ ఆఫ్ పోలీస్ అశోక్ కుమార్**





జగిత్యాల మార్చి 21 (వుదయం ప్రతినిధి) జిల్లాలో రోడ్డు ప్రమాదాలను తగ్గించే ఉద్దేశ్యంతో సురక్షిత ప్రయాణం అనే ప్రత్యేక కార్యక్రమని జిల్లా సుపరెంటెంట్ ఆఫ్ పోలీస్ అశోక్ కుమార్ శుక్రవారం ప్రారంబించారు ఇందులో బాగంగా శుక్రవారం రోడ్డు ప్రమాదాలు ఎక్కువగా జరుగు ప్రదేశాలు (బ్లాక్ స్పాట్స్) ను నెషనల్ హైవే అథారిటీ అధికారులు పోలీసు అధికారులతో కలిసి ఎస్పి సందర్శించారు ఈ సందర్భంగా ఎస్పి మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల నివారణ కోసం ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటించడం వల్లే రోడ్డు ప్రమాదాల నివారణ సాధ్యమవుతుందన్నారు రోడ్డు ప్రమాదాల నివారణకు పోలీసులు అన్ని రకాల చర్యలు తీసుకోవడం జరుగుతుంది కానీ ప్రమాదాలను పూర్తిగా నివారించాలంటే ప్రజల సహకారం అవసరమని ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వాహనాలు నడపాలని ట్రాఫిక్ నియమాలను పాటించాలని సూచించారు జిల్లా వ్యాప్తంగా అధిక రోడ్డు ప్రమాదాలు జరిగే 43 (బ్లాక్ స్పాట్స్) ప్రాంతాలను గుర్తించడం జరిగిందని వివిద శాఖల సమన్వయంతో ప్రమాదాలు జరగకుండా చూడాలని అధికారులకు సూచించారు రోడ్డు ప్రమాదాల నివారణకు అన్ని రకాల చర్యలు తీసుకోవడంతో పాటు పోలీస్ కళా బృందం ద్వారా జాతీయ రహదారి పై ఉన్న అన్ని గ్రామాల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని, హైవేలపై జరిగే యాక్సిడెంట్ లకు సంబంధించి ఫస్ట్ రెస్పాండర్స్ గా ఉండేందుకు హైవేలపై ఉన్న పెట్రోల్ బంక్ వారికి ధాబాలో పని చేసే వారికి యూత్ విలేజెస్ కి ఫస్ట్ ఎయిడ్ సిపిఆర్ పై అవగాహన కలిగించడం జరిగిందని ద్విచక్ర వాహనదారులకు రోడ్డు ప్రమాదాలను వివరించడానికి హెల్మెట్ అవగాహన ర్యాలీని నిర్వహించడం తోపాటు హెల్మెట్ల పంపిణీ కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందన్నారు జిల్లాలో ఎక్కువగా ప్రధాన రహదారికి కలిసే రోడ్డుల వద్ద అధిక ప్రమాదాలు జరిగే అవకాశం ఉన్నందున జాతీయ రహదారులకు ఆనుకొని ఉన్న గ్రామాల ప్రజలకు గ్రామీణ ప్రాంతాలలో రోడ్డు ప్రమాదాల నివారణ చర్యల గురించి ఎక్కువగా అవగాహన కల్పించాలన్నారు ఈసందర్బంగా ఎస్పి ప్రమాదాలు ఎక్కువగా జరుగు ప్రదేశాలను పరిశీలించి రోడ్డు భద్రతా చర్యలు ట్రాఫిక్ నియంత్రణ మార్పుల పై అధికారులకు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారు ప్రమాదకర మలుపుల వద్ద హెచ్చరిక బోర్డులు అండ్ స్పీడ్ బ్రేకర్లు తక్షణమే ఏర్పాటు చేయాలని అధిక ప్రమాదం ఉన్న ప్రాంతాల్లో సీసీ కెమెరాలు అండ్ సిగ్నలింగ్ వ్యవస్థ ఏర్పాటు చేయాలన్నారు అధిక వేగంతో వాహనాలను నడిపే డ్రైవర్లపై కఠిన చర్యలు ఫైన్ విధించడం డ్రైవింగ్ లైసెన్స్ సస్పెన్షన్ వంటి చర్యలు తీసుకోవాలన్నారు రోడ్డు పక్కన అక్రమంగా పార్క్ చేసిన ట్రక్కులు లారీలు ఇతర వాహనాలను తొలగించాలని రాత్రివేళ ప్రమాదాల నివారణ కోసం స్ట్రీట్ లైటింగ్ సదుపాయాలను మెరుగుపరచాలన్నారు డ్రైవర్లు అండ్ ప్రయాణీకులకు రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సీట్ బెల్ట్ హెల్మెట్ ధరించడం వంటి భద్రతా నిబంధనలు ఖచ్చితంగా అమలు పరచాలన్నారు ఈ కార్యక్రమంలో ఎస్పి అశోక్ కుమార్ తో పాటు డిఎస్పి రఘు చందర్ ఐటీ కోర్ ఇన్స్పెక్టర్ రఫిక్ ఖాన్ సిఐ లు వేణుగోపాల్ కృష్ణ రెడ్డి రవి ఎస్ఐ లు సదకర్ నరేష్ మల్లేషం ఎన్ హెచ్ ఏఈ లక్ష్మణ్ ఏఎంవిఐ ప్రమీల పాల్గొన్నారు

# కాంగ్రెస్ పార్టీ నిర్ణయం చారిత్రాత్మకం...

**బీసీలకు 42 శాతం రిజర్వేషన్ శుభ పరిణామం...**
**ఎస్సీ వర్గీకరణ ఆమోదం గొప్ప విషయం...**
**యువ వికాసం ద్వారా యువతకు చేయూత...**
**కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు**

కోరుట్ల మార్చి 21 (వుదయం ప్రతినిధి) కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు ఆధ్వర్యంలో బీసీ బిల్లు 42 శాతం ఆమోదం పొందడం ఎస్సీ వర్గీకరణకు అంగీకారం తెలపడం యువ వికాసం పథకం ద్వారా యువతకు చేయూత నందించడం వంటి ప్రతిష్టాత్మక నిర్ణయాలతో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముందుకు సాగుతున్న తరుణంలో భాగంగా శుక్రవారం కోరుట్ల పట్టణ వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయం నుండి నంది చౌక్ కార్గిల్ కొత్త బస్టాండ్ మీదుగా డైమండ్ హోటల్ వరకు అక్కడ నుండి మళ్లీ తిరిగి కొత్త బస్టాండ్ ముందు గల అంబేద్కర్ విగ్రహం వరకు భారీ బైక్ ర్యాలీ నిర్వహించి అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించిన కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ జువ్వాడి నర్సింగరావు అనంతరం కాంగ్రెస్ పార్టీ అధినేత పార్లమెంటు సభ్యులు రాహుల్ గాంధీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్క ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ రాష్ట్ర అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్న ప్రభాకర్ ల చిత్రపటాలకు పాలాభిషేకం చేసి టపాసులు పేల్చి స్వీట్లు పంపిణీ చేసుకుని సంబరాలు నిర్వహించుకున్నారు



అనంతరం జువ్వాడి నర్సింగరావు మాట్లాడుతూ భారత దేశంలో ఎక్కడా లేని విధంగా ఏ రాష్ట్రాలు చేయలేని సాహసోపేత నిర్ణయాలను తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం తీసుకోవడం జరిగిందని గత ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు 6 గ్యారంటీల అమలు చేయడమే కాకుండా ఇవ్వని హామీలను కూడా అమలు చేస్తూ ప్రజా ప్రభుత్వంగా ప్రజల ముందుకు వెళుతుందన్నారు కామారెడ్డి డిక్లరేషన్ లో భాగంగా అసెంబ్లీలో బీసీ బిల్లు 42 శాతం ఆమోదం పొందడం శుభపరిణామమని దీని ద్వారా బీసీలకు ఉపాధి ఉద్యోగ అవకాశాల్లో రిజర్వేషన్లు పెరుగుతాయన్నారు అంతేకాకుండా ఎస్సీ వర్గీకరణకు రాష్ట్ర ప్రభుత్వం అంగీకారం తెలపడం గొప్ప విషయమన్నారు ఎన్నో ఏళ్లుగా బీసీలు ఎదురు చూస్తున్న రిజర్వేషన్లు బిసి డిక్లరేషన్ ద్వారా బీసీలకల నెరవేరబోతుందన్నారు బీసీ రిజర్వేషన్లు పెరగడం వల్ల రాబోయే రోజుల్లో అధిక శాతం బీసీలకు అవకాశాలు ఉంటాయన్నారు కావున ఇట్టి సదవకాశాన్ని బీసీలు సద్వినియోగం చేసుకోవాలన్నారు కాంగ్రెస్ పార్టీ అంటేనే పేద బడుగు బలహీన వర్గాల సంక్షేమమే ధ్యేయంగా కృషి చేసే ప్రభుత్వం కాబట్టి గత అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని భారీ మెజార్టీతో ప్రజలు గెలిపించారన్నారు ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేరుస్తూ ముందుకు సాగుతున్నామన్నారు అలాగే యువ వికాసం పథకం ద్వారా యువతకు చేయూతనందించేందుకు కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం లక్ష రూపాయల నుండి మూడు లక్షల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేస్తుందని ఇట్టి అవకాశాన్ని యువత సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా ఎదగాలన్నారు ముఖ్యంగా నాయకులు కార్యకర్తలు సమిష్టిగా కృషి చేస్తే సాధించలేనిది అంటూ ఏదీ ఉండదని కావున కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్తూ రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ గెలుపే లక్ష్యంగా కృషి చేయాలన్నారు ఉచిత బస్సు ప్రయాణం ద్వారా మహిళలకు సుమారు నెలకు 5 వేల రూపాయల వరకు ఆర్థిక ఇబ్బందులు తొలగించడం జరిగిందన్నారు ఉచిత బస్సు ప్రయాణం ద్వారా మహిళలు చాలావరకు పుణ్యక్షేత్రాల దర్శనాలు చేసుకోవడం జరుగుతుందన్నారు అలాగే కాంగ్రెస్ పార్టీ చేపట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాలను గ్రామ గ్రామాన తెలియజేస్తూ గ్రామాల్లో ర్యాలీలు నిర్వహించాలనీ కోరారు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు ఏ సమస్య ఉన్న మీడియేటర్ వ్యవస్థ లేకుండా స్వయంగా తనకు సమాచారం అందిస్తే ఆ సమస్య పరిష్కారానికి తప్పకుండా కృషి చేస్తానన్నారు ఈకార్యక్రమంలో కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు తోపాటు కోరుట్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పన్నాల అంజిరెడ్డి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్ మండల కాంగ్రెస్ అధ్యక్షులు కొంతం రాజం బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పెరుమాండ్ల సత్యనారాయణ బీసీ సెల్ జిల్లా అధ్యక్షులు గడ్డం వెంకటేష్ గౌడ్ పట్టణ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు ఎంఎ నయీమ్ మ్యాకల నర్సయ్య ఎంబేరి సత్యనారాయణ చిటిమెల్లి రంజిత్ గుప్తా మచ్చ కవిత రిజ్వాన్ పోతుగంటి శంకర్ గౌడ్ నాయకులు అన్నం అనిల్ ఆడెపు మధు పుప్పాల ప్రభాకర్ బలిజ రాజారెడ్డి భూమారెడ్డి చిట్యాల లక్ష్మీనారాయణ మోర్తాడ్ లక్ష్మీనారాయణ రాంచంద్ రావు సోగ్రాభి ఎడ్ల రమేష్ కట్కమ్ దివాకర్ యటం అరుణ్ సదుల వెంకటస్వామి చిలువేరి విజయ్ అయిండ్ల గణేష్ ఏనుగు రాకేష్ ముల్కప్రసాద్ వసీద్ అయూబ్ ముజబిత్ జగన్నాథ్ లక్ష్మణ్ వాసం అజయ్ సరికేలా నరేష్ చేపూరి కృష్ణారెడ్డి పడాల లచ్చయ్య కిసాన్ సెల్ మండల అధ్యక్షులు నర్సయ్య దండిక కిషోర్ వోలేపు రాజేష్ గాదెల విజయ్ గాదెల అశోక్ శ్రీకాంత్ జికురి కిషోర్ పలువురు మాజీ సర్పంచులు ఎంపీటీసీలు కాంగ్రెస్ పార్టీ వివిధ హొదాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# విద్యార్థులు నైపుణ్యాలు పెంచుకుంటేనే భవిష్యత్తు...



కోరుట్ల మార్చి 21 (వుదయం ప్రతినిధి) కోరుట్ల పట్టణ రామకృష్ణ డిగ్రీ అండ్ పీజీ కళాశాలలో బీకాం చదువుతున్న విద్యార్థులకు మార్చ్ 10వ తేదీ నుండి 21వ తేదీ వరకు 11 రోజులపాటు కమ్యూనికేషన్ స్కిల్స్ ఫైనాన్షియల్ అకౌంటింగ్ స్కిల్స్ గురించి ప్రముఖ సాఫ్ట్వేర్ కంపెనీ జేన్పాక్ట్ ఆదరణ శిక్షణ కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా కళాశాల కరస్పాండెంట్ యాద రామకృష్ణ మాట్లాడుతూ విద్యార్థులు భవిష్యత్తులో అన్ని రకాల నైపుణ్యాలు పెంచుకొని అధునాతన టెక్నాలజీ సహాయంతో ఉన్నతస్థాయి ఉద్యోగాలను సాధించవచ్చునని తెలియజేశారు ఈ శిక్షణ కార్యక్రమంలో జేన్పాక్ట్ కంపెనీ మాస్టర్ ట్రైనర్లు తేజ్ బహదూర్ హన్సుమాన్ కళాశాల డైరెక్టర్ గాడిపేల్లి హరిప్రియ అంజయ్య గౌడ్ ప్రిన్సిపాల్ బెజారపు ప్రవీణ్ కుమార్ అధ్యాపక బృందం అధిక సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు

# చెరువులను ధ్వసం చేస్తున్న గుర్తు తెలియని వ్యక్తులు

**ఆందోళన చెందుతున్న రైతులు**

బెల్లంపల్లి, మార్చి21 (వుదయం ప్రతినిధి) గ్రామీణ ప్రాంతాల్లో వ్యవసాయానికి చెరువులు, కుంటలు ప్రధాన ఆధారం. ఆయుకట్టు భూములకు సాగునీటిని అందించడంతోపాటు భూగర్భజల మట్టాల వృద్ధిలో వాటిదే కీలకపాత్ర. సాగుకు ఆయువుపట్టుగా ఉండే నీటి వనరుల నిర్వహణ అస్తవ్యస్తంగా మారుతోంది. కొందరు గుర్తు తెలియని వ్యక్తులు ఈ మధ్య తాండూరు మండలంలోని సుమారు 80 ఎకరాల ఆయాకట్ట ఉన్న కాసిపేట రంగ సముద్రం చెరువు తూమును గత నెలలో గుర్తు తెలియని వ్యక్తులు ధ్వసం చేయగా సగం నీరు వృదాగ పోయింది. ప్రస్తుతానికి ఇరిగేషన్ అధికారులు





తాత్కాలికంగా మరమ్మత్తులు చేశారు. బెల్లంపల్లి మండలం చాకేపల్లి లో చెరువును ధ్వసం చేయగా వారిపైన సహకరించిన జేసిబి పైన పోలీసులు కేసు నమోదు చేశారు. శుక్రవారం నాడు తాండూరు మండలంలోని సుమారు 100 ఎకరాల మాగనికి నీరు అందించే అచులపూర్ పెద్ద చెరువు మత్తడి కాలువను గుర్తు తెలియని వ్యక్తులు ధ్వసం చేయగా రైతులు రెవిన్యూ అధికారులకు సమాచారం అందించారు. ఈ వరుస సంఘటనలపై ఆయా గ్రామాల రైతులలు ఆందోళన చెందుతున్నారు. సంబంధిత అధికారులు నిఘా పెట్టి ధ్వసం చేస్తున్న వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని రైతులు కోరుతున్నారు.. వర్షాకాలం వచ్చే లోపు ధ్వసం అయిన చెరువు మత్తళ్ళు, తూము కాలువకు మరమ్మతులు చేయాలని రైతులు సంబందిత అధికారులను కోరుతున్నారు.

# డిగ్రీ ఫలితాలలో రామకృష్ణ విద్యార్థుల విజయకేతనం...



కోరుట్ల మార్చి 21 (వుదయం ప్రతినిధి) గురువారం సాయంత్రం వెలువడిన శాతవాహన యూనివర్సిటీ డిగ్రీ మొదటి మూడవ ఐదవ సెమిస్టర్ పరీక్ష ఫలితాలలో కోరుట్ల పట్టణ రామకృష్ణ డిగ్రీ కళాశాల విద్యార్థులు విజయకేతనం ఎగరవేశారు ఇందులొ భీమనాతి శివాని ఎంపీసీఎస్ లో 9.46 జిపిఏ చింతకుంట హాసిని బి జెడ్ సి లో 9.45 జిపిఏ చేపూరి శ్రీవల్లి ఎం ఎస్ టి డి ఎస్ లో 9.3 జిపిఏ బత్తుల ప్రవళిక బి జెడ్ సి లో 9.1 జిపిఏ సిరికొండ వైష్ణవి బీకాం కంప్యూటర్లో 9.16 జిపిఏ కేతిరెడ్డి వైష్ణవి ఎం ఎస్ టి సి ఎస్ లో 9.12 జిపిఏ ఆసిమా నిషాత్ బీ జెడ్ సి లో 9.11 జిపిఏ సాధించి యూనివర్సిటీలోనే అత్యుత్తమ స్థానంలో నిలిచారు ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను కళాశాల కరస్పాండెంట్ యాద రామకృష్ణ డైరెక్టర్ గాడిపెల్లి హరిప్రియ అంజయ్య గౌడ్ ప్రిన్సిపాల్ బెజ్జారపు ప్రవీణ్ కుమార్ అధ్యాపక బృందం అభినందించారు

# ధైర్యంగా పదవ తరగతి పరీక్షలు రాయండి:

వనపర్తి, మార్చి 21(ఎ.ఎం.ఎస్): పదవ తరగతి పరీక్షలకు హాజరవుతున్న విద్యార్థిని, విద్యార్థులకు జానంపేట రాములు శుక్రవారం శుభాకాంక్షలు తెలిపారు. పరీక్షకు వెళ్లే ముందు హాల్‌టికెట్, పెన్ను, పెన్సిల్, ప్యాడ్, రబ్బర్, ఇతర అవసరమైన వస్తువులు ఉన్నది, లేనిది సరి చూసుకోవాలి. వేసవి కాలం నేపథ్యంలో అందరూ ఉదయం పూటనే టిఫిన్ తిని, వాటర్ బాటిల్‌ను వెంట తీసుకువెళ్లాలి అని ఒక ప్రకటనలో విద్యార్థులకు జానంపేట రాములు తెలిపారు.